01ATP13_01ATP13.qxd 13-01-2023 PM 10:54 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 14 జనవరి 2023 పేజీలు : 04

సంక్షేమఫలాలు వివరిస్తున్న మంత్రి

ప్రజలవద్దకే సంక్షేమఫలాలు

- మంత్రి ఉషాశ్రీ చరణ్

బ్రహ్మసముద్రం జనవరి 13 ప్రభాతవార్త,

ప్రజలవద్దకే సంక్షేమఫలాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్కే దక్కుతుందని స్త్రీశిశు సంక్షేమశాకా మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు. మండలంలోని కన్నేపల్లి పంఛాయితీలోని గుడిపల్లి,గొల్లలదొడ్డి,బుడిమేపల్లి గ్రామాలలో గడపగడపకు వైసీపి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు సంక్షేమఫలాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకొన్నారు అర్హులైన ప్రతిఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమఫలాలు అందించిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అనిఅన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంను సందర్శించి గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు,అధికారులు పాల్గొన్నారు

సంక్షేమసారథికి అండగా నిలుద్దాం

- మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం - గడప,గడప లో ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

గ్రామంలో పర్యటిస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, జనవరి 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అన్నింటా ముందుండాలని తపించి సంక్షేమపథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి అండగా నిలుద్దామంటూ ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని ఉప్పర్లపల్లి గ్రామంలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ గ్రామంలోని వీధులన్ని తిరుగుతూ ప్రతి ఇంటికి చేకూరిన లబ్ధిని తెలియజేసే ప్రతులను పంచుతూ, వారి బాగోగులు అడుగుతూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల కోసం ఆరాటపడుతున్న ముఖ్యమంత్రి మరో 30ఏళ్లు అధికారంలో వుండాల్సిన అవసరం వుందన్నారు. ప్రతిపక్షాలు చెబుతున్న మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు హితవు పలికారు. పేదలు ఆత్మస్థైర్యంతో జీవించేలా ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని, అందుకోసమే ముఖ్యమంత్రి వెంట అందరూ నడవాలన్నారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి రాగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో సిమెంటు రోడ్లు, విద్యుత్ లైన్ల ఏర్పాటు, ఫించన్ల మంజూరు తదితర సమస్యలను గ్రామస్థులు వివరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. గ్రామానికి వచ్చిన ఎంఎల్ఏకు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రం వనజ, మార్కెట్యార్డ్ మాజీ చైర్మన్ గోళ్లపల్లి రామక్రిష్ణారెడ్డి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపి గజ్జల వెంగళరెడ్డి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడం మీచేతుల్లోనే ఉంది..!

- అవసరమైన ఆధునిక వ్యవసాయ సాంకేతికతను ప్రభుత్వం ద్వారా అందజేస్తాం- క్షేత్రస్థాయిలో రైతులు వ్యవసాయ సంఘాలుగా ఏర్పడి సమస్యలపై చర్చించుకోవాలి- అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్కుమార్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జేడీఏ చంద్రనాయక్ - సుదీర్ఘంగా కొనసాగిన ఉరవకొండ మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం

మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్కుమార్, మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరెడ్డి

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

వ్యవసాయాన్ని జీవనాధారమైన వృత్తిగా కాకుండా లాభసాటి మార్చుకోవడం మీచేతుల్లోనే ఉందని ఇందుకు అవసరమైన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయశాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తుందని అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) ఎస్.ప్రశాంత్కుమార్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వ్యవసాయశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ చంద్రనాయక్ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మండలి అధ్యక్షుడు వెంకటేశులు అధ్యక్షతన జరుగగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసిన ఉద్దేశం నెరవేరాలంటే క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్బీకే స్థాయిలో మండలస్థాయి, జిల్లా స్థాయికి తీసుకురావాలని అక్కడ కూడా పరిష్కారంకాని సమస్యలను రాష్ట్రస్థాయికి తీసుకెళదామన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో రైతులందరూ కలిసి సంఘాలుగా ఏర్పడి విత్తనం, ఎరువులు, పురుగుల మందులు ఇతరత్రా సమస్యలపై చర్చించుకోవాలన్నారు.

ఆర్బీకేల ఏర్పాటు విప్లవాత్మక సంస్కరణ :

ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) విప్లవాత్మకమైన సంస్కరణ అని ఈ వ్యవస్థ మరింత బలోపేతం కావాల్సి ఉందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయాన్ని ఆధునికీకరించి యాంత్రీకరణ ద్వారా రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే సీయం జగన్ ఉద్దేశమన్నారు. రైతుల కోసం క్షేత్రస్థాయిలో పనిచేసే వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు, రైతుల అభిప్రాయాలను క్రోడీకించుకొని తగిన నిర్ణయాలు తీసుకోవడానికే ప్రభుత్వం అగ్రికల్చర్ మిషన్ ఏర్పాటు చేసిందన్నారు. వ్యవసాయ సలహా మండలి కమిటీలు మొక్కుబడిగా ఉండకుండా నిర్మాణాత్మకంగా పనిచేయాలన్నారు. గత 5 సంవత్సరాల క్రితం కరువు అనే పదాన్ని పదేపదే వినే వారమని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానపరమైన మార్పులు, సంస్కరణలకు ప్రకృతి సహకరిస్తుండటంతో గడిచిన నాలుగేళ్ల కాలంలో కరువు మండలాల ప్రకటన అవసరంలేకుండా పోయిందన్నారు. 2019కు ముందు గడిచిన 20 సంవత్సరాల్లో 18 సంవత్సరాలు కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని అప్పుడే ఎక్కువశాతం ఆత్మహత్యలు జరిగాయని నాటితో పోల్చితే ఇప్పుడు ఆత్మహత్యలు తగ్గాయన్నారు. కాగా సమావేశంలో పాల్గొన్న ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో సరఫరా చేయడంలో యంత్రాంగం విఫలమైందన్నారు. రైతులకు ఇప్పుడు సరఫరా చేస్తున్న కే6 వేరుశెనగ రకం కాకుండా ట్యాగ్ 24 రకం, జేసీ11 పప్పుశెనగ రకం కాకుండా ఇతర వెరైటీలు సరఫరా చేస్తే మంచి దిగుబడులు వచే ్చ అవకాశం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఏడీఏ పద్మజ ఏఓ శశికళ, ఆమిద్యాల పీఏసీఎస్ అధ్యక్షుడు బి.తేజోనాథ్, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్కుమార్, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వ్యవసాయశాఖ సిబ్బంది, ఆర్బీకేల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం...

- ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎమ్మెల్యేను హారతులతో స్వాగతం పలుకుతున్న గ్రామ ప్రజలు , గ్రామంలో సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

తనకల్లు, జనవరి 13, ప్రభాతవార్త:

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గేమేనాయక్ తండా గ్రామ సచివాలయ పరిధిలోని మొగలిచెట్లపల్లి, రామ్లానాయక్ తండా, దుస్సానివారిఇల్లు, ఉంగరాలవారిపల్లి, ఎగుతొట్లిపల్లి గ్రామ నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యేకు ప్రజలు పూలమాలలతో, హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. సిమెంట్ రోడ్లు వేయించాలని ఎమ్మెల్యే గ్రామ ప్రజలు కోరగా ఎక్కడ అవసరమో గుర్తించి ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ను ఆదేశించారు. విద్యుత్ పోల్స్ అదనంగా కావాలని ఎమ్మెల్యేను అడగగా సంబంధిత విద్యుత్ ఇంజనీర్తో మాట్లాడి అదనపు పోల్స్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్కావాలని ఎమ్మెలే ్యను అడగగా సంబంధిత విద్యుత్ ఇంజనీర్తో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. జగనన్న పాలనలో ప్రతిపేదవాడు ఆర్థికంగా ఒక ఉన్నత స్థాయిని పొందాలని వారుచేపట్టిన ప్రతి సంక్షేమ పథకం చిట్టచివరి లబ్ధిదారునికి చేరాలని గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలను తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఏవిధంగా అయితే సంక్షేమ పథకాలు అమలువరుస్తున్నారో అదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాలను కూడా అమలు పరుస్తూ ఆంధ్రా స్ట్రాన్ని ఒక రోల్ మోడల్ రాష్ ్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. వీటన్నింటిని చూసి ఓర్వలేని టిడిపిపార్టీ, ఇతర కూటములు జగన్మోహన్రెడ్డి పైన బురదజల్లుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించాలని గతంలో ఈ విధమైన సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుని ఖాతాలో పడేటివా... జన్మభూమి కమిటీల ద్వారా ప్రజలను పీక్కుతినేవాళ్ళన్నారు. మీ అందరి ఆధరణ జగనన్నకు కావాలని మీ అందరి చలువతో మరిన్ని సంక్షేమ పథకాలు చేపట్టే విధంగా వారిని ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ పూలనరసింహులు, తహసిల్దార్ మధునాయక్, యుఓఆర్డి ఆనందయ్య, కన్వీనర్ మధుసూధన్రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్లు చిన ్నపరెడ్డి, కోట్లిపల్లి సర్పంచ్ సురేష్కుమార్రెడ్డి, శైలజ, యువనాయకులు ఎర్రగుంటపల్లి శివశంకర్, నాగేంద్ర, శ్రీనివాసులు, మునేనాయక్, ఎంపిటిసిలు జయప్రద, హిమధర్రెడ్డి, చలపతి, ఈశ్వరప్ప, శ్రీనివాసులు, అగ్రిబోర్డ్ చైర్మెన్ కొండా మల్లికార్జున, మబ్బ అశోక్వర్ధన్రెడ్డి, ఆసుపత్రి కమిటీ చైర్మెన్ రామ్దేశాయ్, మార్కెట్యార్డ్ పూల శీన, టెంపుల్ డైరెక్టర్ రమేష్నాయక్, నీలకంఠారెడ్డి, శ్రీనివాసులు నాయక్, అయూబ్, పొలం సిద్దారెడ్డి, బాలిరెడ్డి, అమూల్యనాథ్రెడ్డి, దొరస్వామి, మైనార్టీ నాయకులు బాబాఫక్రుద్దీన్, విశ్వనాథరెడ్డి, చంద్రమోహన్, సోషల్మీడియా సోదరులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తన్నుకున్న అధికారపార్టీ కౌన్సిలర్లు

- వివాదంగా ఇంటి నిర్మాణం

ఘర్షణపడుతున్న దృశ్యం

హిందూపురం, జనవరి 13 ప్రభాతవార్త

ఆ ఇద్దరు ప్రజాప్రతినిధులు దశాబ్దన్నర కాలంగా వ్యక్తిగత శత్రువులుగా కొనసాగుతున్నారు. తాజాగా ఇంటి నిర్మాణం విషయంలో విభేదాలు తారాస్థాయికి చేరుకోగా నడిరోడ్డుపై పరస్పరం అధికారపార్టీకి చెందిన ఆ ఇద్దరు వర్గీయులతో కలిసి తన్నుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గతంలో తెలుగుదేశం పార్టీలో వున్నప్పటికి కూడా విభేదాలు వున్నాయి. వీరిద్దరు నాల్గవ సారి కౌన్సిలర్గా గెలుపొందిన రోషన్ 29వవార్డుకు, రెండవమారు కౌన్సిలర్గా వున్న ఇర్షాద్ 5వవార్డుకు ప్రాతినిధ్యం వహించారు. కౌన్సిలర్ ఇర్షాద్ తన ఇంటి నిర్మాణం ముక్కిడిపేటలో చేపట్టాడు. ఇతనికి బద్దవిరోధిగా ఉన్న రోషన్ ఇంటి సమీపంలో ఈ నిర్మాణం జరుగుతోంది. నిర్ణీత స్థలం కంటే ఎక్కువగా మున్సిపల్ రోడ్డును ఇర్షాద్ కబ్జా చేసి కడుతున్నాడని మున్సిపల్ చైర్పర్సన్, అధికారులకు ఫిర్యాదు చేశాడు. వారం రోజులకు పైగా వివాదం జరుగుతుండగా అది తీవ్రరూప ం దాల్చింది. మున్సిపల్ పర్మిషన్ తీసుకోకుండా అదనపు స్థలంలో అక్రమంగా నిర్మాణం జరుగుతోందని బావించిన మున్సిపల్చైర్పర్సన్, అధికారులు చర్యకు దిగారు. జెసిబి వాహనంతో పోలీసుల రక్షణగా మున్సిపల్ సిబ్బంది నిర్మాణం జరుగుతున్న ప్రాంతానికి చేరుకోగానే వివాదం ముదిరింది. రోషన్, ఇర్షాద్ వర్గీయులు అరుపులు, కేకలతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. తదుపరి వారు వేర్వేరుగా ఒన్టౌన్ పోలీసుస్టేషన్కు వెళ్లి ఒకరిపై ఒక్కరు ఫిర్యాదులను సిఐ వెంకటేశ్వర్లుకు అందచేశారు.

అనంతపురం రేంజ్ డిఐజి జిల్లాల ఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్

టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్

అనంతపురం క్రైం, జనవరి 13 ప్రభాతవార్త

అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ గురువారం రేంజ్ పరిధిలో అనంతపురం, శ్రీ సత్యసాయి, తిరుపతి,చిత్తూరు జిల్లాల ఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర డిజిపి జారీ చేసిన ఆదేశాల మేరకు గత ఏడాది నమోదైన ఫోక్సో కేసుల్లో చార్జిషీటు దాఖలుచేయాల్సిన అంశం, యుఐ కేసులు, ఎన్డిపిఎస్, డ్రగ్స్ కేసులపై సమీక్ష చేశారు. ఫోక్సో కేసుల్లో జాప్యం లేకుండా చార్జిషీటు దాఖలు చేసి వెంటనే సిసి నంబర్లు తీసుకోవాలి, చిన్న పిల్లలపై దారుణంగా జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి ప్రతి ఎస్పీ ఐదు కేసులు, జిల్లాఓ ఉన్న డిఎస్పీలు చెరో ఐదు కేసులను వ్యక్తిగతంగా పర్యవేక్షించి కోర్టుల్లో నింధితులకు శిక్షలు పడేలా అన్నిచర్యలు చేపట్టాలి. ఒకటి కంటే ఎక్కువ ఫోక్సో కేసుల్లో ఉన్న నింధితు లపై షీట్స్ ఓపెన్ చేసి వారిపై నిఘా ఉంచాలన్నారు. సంక్రాంతి సందర్భంగా జల్లికట్టు, కోడి పందేలు, బెట్టింగులు, గ్యాంబ్లింగ్ జరగకుండా కృషి చేయాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్లో అనంతపురం, శ్రీ సత్యసాయి, తిరుపతి, చిత్తూరు జిల్లాల ఎస్పీలు డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి, రాహుల్దేవ్సింగ్, పరమేశ్వ రరెడ్డి, రిషాంత్రెడ్డి, ఆయా జిల్లా పోలీసు కార్యాలయాల నుండి పాల్గొన్నారు.

ముగ్గురు పంచాయితీ ఉద్యోగులు సస్పెన్షన్

- డిపిఓ ప్రభాకర్రావు

అనంతపురం సిటీ, జనవరి 13 ప్రభాతవార్త

గత కొన్ని నెలలుగా విధులకు గైర్హాజరు అవుతున్న ముగ్గురు సిబ్బందని సస్పెండ్ చేసినట్లు డిపిఓ ప్రభాకర్రావు పేర్కొన్నారు. డిజిటల్ అసిస్టెంట్ సాయితరుణ్, పంచాయితీ కార్యదర్శిలు విష్ణువర్ధన్రెడ్డి, రాజప్పలు కొన్ని నెలలుగా విధులకు గైర్హాజరు అవుతుండటంతో పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించక పోవడంతో వారిని సస్పెండ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. క్రమశిక్షణ రాహిత్యానికి ఉద్యోగులు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

చైర్పర్సన్, కౌన్సిలర్ తీవ్ర వాగ్వివాదం

- పరస్పరం పోలీసులకు ఫిర్యాదులు - అధికారపార్టీలో తారాస్థాయికి విభేదాలు

హిందూపురం, జనవరి 13 ప్రభాతవార్త

వైసిపికి చెందిన మున్సిపల్చైర్పర్సన్ ఇంద్రజ చాంబర్లో అదే పార్టీకి చెందిన 33వవార్డు వైసిపి కౌన్సిలర్ శివకుమార్, మరికొంత మంది కౌన్సిలర్లతో వెళ్లగా ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇర్షాద్ ఇంటి నిర్మాణంలో ఘర్షణ జరిగిన అనంతరం ఈ అంశాన్ని మాట్లాడేందుకు చైర్పర్సన్ చాంబర్లోకి ఇర్షాద్తో కలిసి శివకుమార్, ఆషిఫుల్లా తదితర కౌన్సిలర్లు వెళ్లారు. వైసిపి కౌన్సిలర్లు ఇర్షాద్, రోషన్ల మధ్య వివాదం పరిష్కారానికి చైర్పర్సన్ చొరవ తీసుకోకుండా ఒకేసారి జెసిబి పంపి నిర్మాణాలు కూల్చేందుకు ఎందుకు అనుమతులు ఇచ్చారని శివకుమార్ చైర్పర్సన్ను ప్రశ్నించినట్లు తెలిసింది. ఒకరికి సపోర్టుగా నిలబడడం ఏంటని ఆయన తీవ్ర స్వరంతో గట్టిగా మాట్లాడినట్లు చెప్పారు. దీనిపై చైర్పర్సన్ స ్పందిస్తూ వివాదం పరిష్కారం కొరకు కౌన్సిలర్ ఇర్షాద్తో మాట్లాడినట్లు తెలిసింది. తనను మహిళ అని చూడకుండా చైర్పర్సన్ హోదాలో వున్న వ్యక్తిని ఏకవచనంతో శివకుమార్ మాట్లాడుతూ అవమానపరిచారని ఆమె ప్రభాతవార్త ప్రతినిధికి చెప్పారు. అంతేకాకుండా నిన్ను చైర్పర్సన్ చేసి ఆసీటులో కూర్చోబెట్టారని శివ చెప్పాడని తనకు ఈ పదవి సిఎం జగన్మోహన్రెడ్డి ఇచ్చారని చెప్పానన్నారు. మేము నిన్ను ఎన్నుకుని సీట్లో పెడితే నీ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తావా అంటూ దురుసుగా గద్దించాడని ఆమె ఆరోపించారు. రెండు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరుగుతున్న క్రమంలో చైర్పర్సన్ అక్కడి నుండి మనస్థాపం చెంది కన్నీరు పెట్టుకుంటూ బయటకు వెళ్లినట్లు ఆమె వర్గీయులు తెలిపారు. తన భార్య ఇంద్రజను అవమానించారని బావించిన చైర్పర్సన్ భర్త శ్రీనివాసులు కొందరితో కలిసి మున్సిపల్ కార్యాలయం చేరుకున్నారు.

మహిళ అని చూడకుండా ఈ తరహా వ్యవహరించడం సరికాదని మీరంతా సీనియర్లు కదా అని ఆయన వారితో మాట్లాడుతున్న క్రమంలో మరోమారు అసమ్మతి కౌన్సిలర్లు, శ్రీనివాసులు మధ్య స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకుంది. తదుపరి చైర్పర్సన్ నేరుగా ఒన్టౌన్ పోలీసుస్టేషన్కు వెళ్లి తనను అవమానించిన కౌన్సిలర్ శివకుమార్పై చర్యలు తీసుకోవాలని సిఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు ఇచ్చి వెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న శివకుమార్, తదితర కన్సిలర్లు సాయంత్రం ఒప్టౌన్ పోలీసుస్టేషన్కు వెళ్లారు. చైర్పర్సన్ తనను అవమానించిందని శివ కౌంటర్ ఫిర్యాదు సిఐకి ఇచ్చారు. అదేవిధంగా చైర్పర్సన్ భర్త శ్రీనివాసులు నవీన్ అనే కార ్యకర్తను కులం పేరుతో దూషించాడని పేర్కొంటూ మరో ఫిర్యాదును సిఐకి ఇచ్చారు. మొత్తంపై ఈ రోజు వైసిపి వైరి వర్గాలు పోలీసులకు 5 ఫిర్యాదులు అందచేశాయి. తీవ్రస్థాయిలో వున్న పార్టీ విభేదాలు మరోమారు బజారునపడ్డాయి. విషయం తెలుసుకున ్న నియోజకవర్గం పరిశీలకులు రెడ్డిశేఖర్ వేరే ప్రాంతం నుండి స్థానిక నాయకులతో మాట్లాడినట్లు తెలిసింది. ఈ ఫిర్యాదులు ఎఫ్ఐఆర్ కావని త్వరలో తాను వచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామి ఇచ్చినట్లు కార్యకర ్తలు చెబుతున్నారు.

02ATP27_02ATP27.qxd 13-01-2023 PM 10:26 Page 1

మంత్రికి ఇసుక దోచుకోవడంలోవున్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు - ఉమా

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

బ్రహ్మసముద్రం జనవరి 13 ప్రభాతవార్త,

మంత్రికి ఇసుక దోచుకోవడంలోవున్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం ఇన్చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు అన్నారు. మండలంలోని తీటకల్లు, ఎరడికెర గ్రామాలలో కన్వినర్ శ్రీరాములు అధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న ఉమా గ్రామంలో తిరిగి జగన్ ప్రభుత్వంలో సంక్షేమఫలాలు తప్పా అభివృద్ధి ఇసుమంతకూడా జరగలేదని ప్రజలకు తెలియజేశారు. ఉమ్మడి అనంతపురంకు ఏకైక మంత్రిగావున్న కళ్యాణదుర్గం అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అన్చందాగావుందని అన్నారు. తెదేపా ప్రభుత్వంలో కనీసం బీటీపికి సాగునీరు అందించడంలో కలువ పనులైనా మోదలు పెట్టాం వైసీపి ప్రభుత్వం వచ్చి మూడున్నర సంవత్సరాలు గడిచినా కాలువపనులను మెదలుపెట్టలేదని ఎంయల్ఏగా వున్నప్పుడు పదేపదే బీటీపికి కాలువనీరు అందించి ఓట్లు అడగడానికి వస్తానని చెప్పిన మంత్రి అయ్యాక బీటీపి ఊసే మరిచి దానిపై మాట్లాడటంలేదని అన్నారు కనీసం ప్రజలకు రోడ్లు వేయలేని ప్రభుత్వం బీటీపి కాలువ పనులు చేస్తారా ప్రజలు ఆలోచించాలని అన్నారు. అనంతరం పోస్టర్లతో గ్రామాలలో తిరిగారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఏడి

బొమ్మనహాళ్, జనవరి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సంఘం సమావేశం అధ్యక్షులు గురురాజ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాయదుర్గం ఏడి లక్ష్మానాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ అధికారులు సంఘం సభ్యులు పాల్గొని ప్రభుత్వం నుంచి రైతులకు డ్రిప్పులు, పైపులు, ట్రాక్టర్ పనిముట్లు, స్ప్రింక్లర్లు, తార్పాళ్లు, వ్యవసాయ పనిముట్లను ఇవ్వాలని సంఘం వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. రైతుల భూములలో బోరు బావులను గుర్తించి వారికి అవసరమైన సామాగ్రిని అందజేయగలిగితే రైతులు పంట సాగు చేసుకోవ డానికి సౌకర్యంగా ఉంటుందని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏడి లక్ష్మానాయక్ మాట్లాడుతూ.. రైతు పనిముట్లు అందజేయడానికి ప్రభుత్వా నికి నివేదిక పంపుతామని వారు రైతులకు తెలిపారు. పిఎం కిసాన్ పడని వారు జనవరి 15 వరకు ఆఖరి తేది ఉందని, ఇకెవైసి చేయించుకున్న వారే పిఎం కిసాన్‌కు అర్హులని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల వ్యవసాయ అధికారి బాషా, వెటర్నరీ డాక్టర్ వెంకటరెడ్డి, ఏఈఓ గోపాల్, విఏసి వీరాంజినేయులు, కమిటీ సభ్యులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

బెలుగుప్ప, జనవరి 13 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన వారు

మండలపరిధిలో గుండ్లపల్లి, రమణేపల్ల రహదారిలో రెండు మోటారు సైకిళ్లు ఢీ కొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. అటు నుంచి వెళ్తున్న ప్రయాణికులు చూసి 108కు సమాచారం అందించారు. వెంటనే వారిని కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆ ముగ్గురు నక్కలపల్లికి చెందిన భగవాన్‌రెడ్డి, మంగళ సంజన్న, యలగలవంక తాండకు చెందిన వెంకటేష్‌నాయక్ అని తెలుసుకుని వారి బంధువులకు సమాచారం అందించారు.

లేపాక్షిలో వ్యవసాయ సలహామండలి సమావేశం

సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, జనవరి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని లేపాక్షిలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని వ్యవసాయాధికారి శ్రీలత అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా 155251 టోల్‌ఫ్రీ నెంబర్ సమీకృత రైతు సమాచారం కేంద్రం ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన శాస్త్ర, సాంకేతిక అంశాలపై సలహాలు, సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధశాఖలైన విద్యుత్‌శాఖ, పట్టుపరిశ్రమశాఖ, పశుసంవర్ధకశాఖ, అధికారులు ఆయా శాఖలో అమలవుతున్న పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అడ్వైజరీ బోర్డు సభ్యులు, రైతులు, ఎఇఒ పుష్పలత, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

సోనామసూరి బియ్యం పేరుతో మోసం

-ఉరవకొండలో మోసపోయిన పలువురు మహిళలు

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త :

మేలు రకం సోనామసూరి బియ్యంగా నమ్మబలికి స్టోర్ బియ్యాన్ని అంటగట్టి ఊడాయిస్తున్న ఘటనలు ఉరవకొండలో నిత్యం చోటు చేసుకొంటున్నాయి. కొందరు వ్యాపారులు మావద్దకు వచ్చి మేలు రకం బియ్యం ఉన్నాయని శాంపిల్ అందించి 10వేల రూపాయలు తీసుకొని బియ్యం సంచి మధ్యలో స్టోర్ బియ్యాన్ని వేసి ఉంచిన బస్తాలు అందించి మోసం చేశారని పట్టణంలోని డ్రైవర్స్ కాలనీకు చెందిన ఒక మహిళ పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది.

ప్రభుత్వానికి ఎగనామం పెడుతున్న ప్రైవేట్ బస్సులు

- కర్ణాటక నుంచి ఆంధ్రలోకి రైయ్..రైయ్.. !- అనధికారికంగా కణేకల్ బళ్లారికి బస్సు - మామూళ్ల మత్తులో జోగుతున్న ఎంవిఐ అధికారులు

కర్ణాటక ప్రభుత్వం ఇచ్చిన ధృవీకరణ పత్రం

క్రాప్‌కి వేసిన బస్సు

ఎలాంటి అనుమతి లేకుండా తిరుగుతున్న బస్సు

బొమ్మనహాళ్, జనవరి 13 ప్రభాతవార్త

కర్ణాటక ప్రాంతంలోని చెల్లికెర, కొత్తూరు రూట్‌లలో తిరగాల్సిన ప్రైవేట్ బస్సు కణేకల్ బళ్లారికి అనధికారికంగా నిర్వహకులు తిప్పుతూ ధనార్జన పొందుతున్నారు. ప్రభుత్వం ఎక్కడి నుంచి అనుమతులు ఉంటాయో అక్కడే తిరగాల్సిన బస్సులు నిర్వహకులు మాత్రం వారి స్వలాభాల కోసం ఇష్టాను సారంగా తిప్పుతున్నారని గుసగుసలు వెల్లువెత్తుతున్నాయి. తనిఖీ చేయాల్సిన ఎంవిఐ అధికారులు బస్సు నిర్వహకులతో కుమ్మక్కై నిద్రమత్తులో ఉన్నారని స్థానికులు అంటున్నారు. సామాన్య ప్రజలు, నిరుపేదలు పొట్టకూటి కోసం ఆటోలు తెచ్చుకుని జీవనం కొనసాగిస్తుంటే అలాంటి వారిపై ఎంవిఐ అధికారులు పలు విధాల ఆంక్షలతో జరిమానాలు వేస్తున్నారని, ప్రైవేట్ బస్సులు పట్టపగలే ఎలాంటి అనుమతులు లేకుండా తిరుగుతున్నా అధికారులు కనపడలేదా అని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇంత మౌనం వహించడంపై పలు విధాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ బస్సుల నిర్వహకులు కాలర్లు ఎగరవేసుకుని మమ్మల్ని ఎవడ్రా ఆపేది అని విచ్చల విడిగా రెండు సింగల్స్‌ని, ఆరు సింగల్స్‌గా తిప్పుతూ ధనార్జనతో జోబులు నింపుకుంటున్నారు. సుమారు నాలుగు నెలలుగా ఏ ఒక్క ఆధారం లేక తిరుగుతున్న ప్రైవేట్ బస్సుని ఎంవిఐ అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. కంచె చేనుమేస్తే కావలి ఎవరన్న రీతిలో ఉందని ప్రజలు పలు విధాలుగా విమర్శిస్తున్నారు. గతంలో తిరిగే ప్రైవేట్ బస్సు కాలం చెల్లిందని బస్సుక్రాప్‌కి వేశారు. ప్రైవేట్ బస్సు క్రాప్‌కు వేసే సమయంలో సంబంధిత ఆర్టిఓ కార్యాలయంలో రాత పూర్వకంగా రాసి బస్సు కాలం చెల్లినందుకు క్రాప్‌కి వేస్తున్నామని ఆ బస్సుకి సంబంధించిన పర్మిట్‌లో ఆ నెంబర్‌ణు తొలగించి మరో బస్సు నెంబర్‌ని పర్మిట్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంది. కానీ దానికి విరుద్దంగా ఎలాంటి అనుమతులు లేకుండా కణేకల్ బళ్లారి రహదారిపై ఆరు సింగిల్స్ రుయ్‌రుయ్‌మని తిరుగుతున్నా అధికారులు తనిఖీ చేయడంలో వెనుకంజలో ఉన్నారని మండల ప్రజలు తెలిపారు. నిర్వహకులకు బస్సుకు సంబంధించిన పత్రాలు బస్సులో పెట్టుకోవాలని ప్రభుత్వ అనుమతులు ఉన్నా అలాంటి ఏవీ బస్సులో ఉంచుకోవడం లేదు. క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రైవేట్ బస్సు నిర్వహకులు మామూళ్లు అందిస్తు అదే అదునుగా చూసుకుని విచ్చల విడిగా వారికి నచ్చిన సమయంలో ఆర్టిసి బస్సు ముందు ప్రైవేట్ బస్సులు నింపుకుని అనుమతులకు మించి నింపుకుని కాసులు కురిపించుకుంటున్నారు. ప్రైవేట్ బస్సులు హల్‌ఛల్ చేస్తుంటే ఆర్టిసి అధికారులు సైతం చోద్యం చూస్తున్నారని, రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం మూడు డిపోలకు భారీగా గండి పడుతోందని, ఇంత జరుగుతున్నా ఆర్టిసి అధికారుల మౌనం వెనుక అర్థం ఏమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రైవేట్ బస్సులపై కొరడా జులుపించి ప్రభుత్వం నుంచి ఎక్కడి నుంచి ఎక్కడికి అనుమతులు ఉన్నాయో పరిశీలించి అనుమతుల ప్రకారమే బస్సులు తిరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

రైతు ఆత్మహత్యల్లో అనంతపురం జిల్లా రాష్ట్రంలోనే నంబర్ వన్..!

- ఈ-క్రాప్ బుకింగ్, ఈకేవైసీలో ఉరవకొండ డివిజన్ వెనుకబడింది
- వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జేడీఏ చంద్రనాయక్
- జేడీఏ చంద్రనాయక్, ఉరవకొండ ఏడీఏ పద్మజ మధ్య సంవాదం

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రనాయక్, జేడీఏ చంద్రనాయక్ మాటలకు కౌంటర్ ఇస్తున్న ఏడీఏ పద్మజ

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా మోదటి స్థానంలో ఉందని గడిచిన ఏడాది కాలంలో 48 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వ్యవసాయశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ చంద్రనాయక్ పేర్కొన్నారు. ఉరవకొండలో జరిగిన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంలో పాల్గొన్న ఆయన ఈమేరకు వెల్లడించారు. రైతు ఆత్మహత్యల నివారణకు జీవనరేఖ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్న రైతులు ఈ హెల్ప్‌లైన్‌ను సంప్రదిస్తే ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనను దూరంచేసి వారికి బ్యాంకుల ద్వారా రుణాలు, పాడిపశువులు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ-క్రాప్ బుకింగ్, ఈకేవీసీ పూర్తి చేయడంలో ఉరవకొండ డివిజన్ జిల్లాలోనే అత్యంత వెనుకబడి ఉందన్నారు. రైతులు ఈనెల 15 తేదీలోపు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని లేనిపక్షంలో పీయం కిసాన్ సాయం అందదన్నారు. పప్పుశెనగ పంట ప్రస్తుతం కోత దశలో ఉందని ఎంఎస్‌పీ కంటే బహిరంగ మార్కెట్‌లో రేటు తక్కువగా ఉన్న సమయంలోనే ప్రభుత్వం కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఆర్‌బీకేల్లో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటారని తమకు అవసరమైన ఎరువుల కోసం రైతులు ఇండెంట్ పెడితే వాటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఆర్‌బీకేల్లో పంటల వివరాలు తెలియజేసే చిన్నపాటి లైబ్రరీ అందని దాన్ని వినియోగించుకోవాలని మార్కెట్‌కు అనుగుణంగా వ్యవసాయం చేయాలన్నారు. కాగా అంతకు ముందు మాట్లాడిన ఏడీఏ పద్మజ ప్రభుత్వం మంజూరు చేసిన ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర అంశాలను చెబుతుండగా ఇదివరకు జరిగిపోయింది కాదని ఇప్పుడు జరుగుతున్న విషయం గూర్చి మాట్లాడాలని జేఏసీ చంద్రనాయక్ చెప్పడంతో వారిరువురి మధ్య సంవాదం చోటు చేసుకొంది. చేసింది అందరికీ తెలియజేయడం తన బాధ్యత కాబట్టే చెబుతున్నానని ఏడీఏ చెప్పడంతో సమావేశంలో అందరూ విస్తుపోయారు.

ఘనంగా లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి

- గుంతకల్లు రోడ్డులో 350 మందికి అన్నదానం

భోజనం వడ్డిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు , అన్నదాన కార్యక్రమం దృశ్యం

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి శుక్రవారం ఉరవకొండలో స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పట్టణంలోని స్థానిక గుంతకల్లు రోడ్డులోని పెట్రోల్ బంకువద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు మెల్విన్ జోల్స్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 350 మందికి అన్నదాన నిర్వహించారు. క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ తోటివారికి, సమాజానికి సేవ చేయాలన్న తలంపుతో మెల్విన్‌జోన్స్‌చే స్థాపించబడిన లయన్స్‌క్లబ్ నేడు ప్రపంచ దేశాల్లో వేలాది శాఖలుగా విస్తరించి ఉచిత ఆరోగ్య శిబిరాలు, పేద విద్యార్థులు, క్రీడాకారులకు ప్రోత్సహకాలు అందిస్తున్నదన్నారు. సమాజ శ్రేయస్సు కోసం తమ సొంత నిధులను వేచ్చిస్తూ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తినిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బి.లక్ష్మినారాయణ, కోశాధికారి టెక్కే నజీర్‌సాబ్, ప్రతినిధులు టి.గణేష్‌బాబు, పి.జి.ఎస్.నూర్‌మహమ్మద్, జి.కె.శ్రీధర్, యం.విశ్వనాథ్, ప్యాపిలి జయన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి బాలవికాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేసిన విద్యార్థులు

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ సత్యసాయి గురుచరణ భజన మందిరం ఆవరణంలో శుక్రవారం శ్రీ సత్యసాయి బాలవికాస్ ఆధ్వర్యంలో బాలవికాస్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బాలవికాస్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల్లో పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేసి వాటిని రంగులు అద్ది ఆకర్షణీయంగా తీర్చిదిద్దగా అందరినీ ఆకట్టుకున్నాయి. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నిర్వాహకులు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ గురువులు కె.విజయప్రభ, యశ్వంత్, రూపేష్‌సాయి, యూత్ కో ఆర్డినేటర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ముగ్గులు వేస్తున్న బాలవికాస్ విద్యార్థులు

అనారోగ్యంతో బాధపడుతున్న మైనార్టీ యువకుడికి ఆర్థిక సాయం

- యువనేత వై.ప్రణయ్‌రెడ్డి ఆదేశాలతో రూ.10వేలు అందజేత

ఆర్థికసాయం అందిస్తున్న వైసీపీ నాయకులు

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

పట్టణంలోని కొలిమి వీధికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ సానుభూతిపరుడు యువకుడు జిలాన్‌కు వైసీపీ నాయకులు శుక్రవారం 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌రెడ్డి సూచనలతో బాధితుడి ఇంటికి వెళ్లి సాయం అందించి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వడ్ల సలీం, బ్యాళ్ల ప్రసాద్, ఇంతియాజ్, షమ్ము, పవన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండలో సినిమా టికెట్టు ధరలకు రెక్కలు..!

- పెద్ద హీరోల సినిమాలు విడుదలతో ప్రేక్షకుల నిలువు దోపిడి
- బెన్ఫిట్ షో టికెట్ ధర రూ.250, మిగిలిన షోలకు రూ.200
- టికెట్లపై ధర ముద్రించకుండా నింబధనలు ఉల్లంఘిస్తున్న వైనం
- అన్నీ తెలిసినా పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు

ఉరవకొండ వీరసింహారెడ్డి ప్రదర్శిస్తున్న సినిమా థియేటర్

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

కొత్త సినిమా రిలీజ్ అయ్యిందంటేచాలు ఉరవకొండలో ప్రేక్షకులు నిలువు దోపిడికి గురవుతున్నారు. అభిమాన హీరో సినిమాను అందరికంటే తామే ముందు చూడాలన్న వారి ఆత్రుత, అభిమానాన్ని అడ్డుపెట్టుకొని సినిమా

వాల్తేరు వీరయ్య సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్



టికెట్టుపై ధర ముద్రించని దృశ్యం

ప్రదర్శకులు వారి జేబులకు చిల్లులు పెడుతున్నారు. పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలోగల ఒక సినిమా థియేటర్‌లో గురువారం తెలుగు సినిమా అగ్ర హీరోల్లో ఒకరైన నందమూరి బాలకృష్ణ నటించిన 'వీరసింహారెడ్డి', శుక్రవారం కామన్నకట్ట ప్రాంతంలోని ఒక థియేటర్‌లో మెగాస్టార్ చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య' సినిమాలు విడుదల కాగా టికెట్టు ధరలకు రెక్కలొచ్చాయి. తెల్లవారుజామున బెన్ఫిట్ షో ప్రదర్శించి దాని టికెట్ ధరను 250 రూపాయలు వసూళు చేయగా మిగిలిన షోలకు 200 రూపాయలు ధరగా నిర్ణయించడం విమర్శలకు తావిస్తోంది. పెద్ద పెద్ద నగరాల్లో కూడా లేని టికెట్ ధరలను ఇక్కడ వసూళు చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రేక్షకుల నుండి వసూళు చేసే టికెట్ ధరను టికెట్‌పై కచ్చితంగా ముద్రించాల్సి ఉండగా ఉరవకొండలో ఏ సినిమా థియేటర్‌లోనూ టికెట్లపై ధర ముద్రించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. సీనిమాల ప్రదర్శన వ్యాపారంలో రాజకీయ పలుకుబడి కల్గిన వారు ప్రవేశించడంతో వారు ఏమి చేసినా అడ్డుకునే వారు లేకుండా పోతున్నట్లు సమాచారం. ఇంకెంతకాలం ఈ దోపిడికు గురికావాలని దీనికి అడ్డుకట్ట వేసేవారే లేరా అంటూ ప్రేక్షకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులైనా ఈ విషయమై స్పందించాల్సి ఉంది.

చిన్నముష్టూరులో లింగ వివక్ష, బ్రూణ హత్యల నివారణపై ర్యాలీ

- పీసీ పీఎన్‌డీటీ చట్టం గూర్చి తెలియజేసిన ఆరోగ్య సిబ్బంది

చిన్నముష్టూరు గ్రామంలో లింగ వివక్ష, బ్రూణ హత్యలపై అవగాహన ర్యాలీ జరిగిన దృశ్యం

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో శుక్రవారం లింగ వివక్ష, బ్రూణ హత్యల నివారణపై రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ గ్రామ స్థాయిలో వీఆర్‌ఓ గోపాల్, ఏఎన్‌ఎం హేమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజేశ్వరి, చౌడమ్మ, ఆశా కార్యకర్తలు నరసమ్మలతో పీసీ పీఎన్‌డీటీ కమిటీను ఏర్పాటు చేసిన అనంతరం మాట్లాడారు. గర్భవతులకు సమాజంలో ఆడపిల్లల ఆవశ్యకతను తెలియజేస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవద్దని సూచించారు. ఆడపిల్లలకు అవకాశాలు కల్పిస్తే మగ వారికంటే ధీటుగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

నేడు అయ్యప్ప ఆలయంలో అఖండ జ్యోతి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా హౌసింగ్ అధికారి

ఓబుళదేవరచెరువు, జనవరి 13, ప్రభాతవార్త : మండలంలోని యం కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర శ్శాస్త అయ్యప్పస్వామి ఆల యంలో నేడు(శనివారం) మకం ్జ్యోతి దర్శన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్మాణ సంకల ్ప కులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శబరి మల అయ్యప్పస్వామి మకరజ్యోతి దర్శనాని ్న పురస్కరించుకుని ప్రతి యేటా ఆలయం వద్ద మకరజ్యోతి దర్శనం భక్తులకు కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే 18 కేజీల కర్పూరంతో ఆఖండ జ్యోతిని సాయంత్రం 5 గంటల నుండి 6.15 వరకూ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కనుకు భక్తులు అధిక సంఖ్యలో మకరజ్యోతి దర్శనం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

జియోట్యాగింగ్ వేగవంతం చేయాలి
- హౌసింగ్ జిల్లా అధికారి చంద్రమౌళిరెడ్డి

ఉరుసు చైర్మన్‌కు విరాళాన్ని అందచేస్తున్న పూల

ఓబుళదేవరచెరువు, జనవరి 13, ప్రభాతవార్త : నవరత్నాలు పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాల నిర్మాణాలు చేపట్టేందుకు జియోట్యాగింగ్ పక్రియను వేగవంతం చేయాలని జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి చంద్రమౌళిరెడ్డి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. ఇందులో భాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాల యంలో హౌసింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల వ్యాప్త ంగా 3250 పక్కాగృహాలు మంజూరయ్యాయన్నారు. అయితే ఇప్పటి వరకూ కేవలం 800 ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు జియోట్యాగింగ్ చేశారన్నారు. ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకుల సహకారంతో మిగిలిన వాటికి జియో ట్యాంగింగ్ పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హౌసి ంగ్ శాఖలో ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు నిధులు పుష్కలంగా ఉన్నాయని బిల్లులు త్వరితగతిన చల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న విషయం లబ్ధిదా రులకు తెలియచేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఈ నాగ రాజు, ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, జడ్పిటిసి కుర్లి దామోద ర్‌రెడ్డి, ఎంపిడిఓ పోలప్ప, ఏఈ హరిక్రాష్‌రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సిఈసి సభ్యులు పూల

బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న పూల శ్రీనివాస్‌రెడ్డి

నంబులపూలకుంట, జనవరి 13, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో శుక్ర వారం వైసిపిరాష్ట్ర సిఈసి సభ్యులు పూల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూల మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు పూల శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభిం చడం జరిగింది. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పూల శ్రీనివాసరెడ్డితో పాటు వైసిపి నాయకులు బత్తలవెంకటరమణ, పట్టణ అధ్యక్షులు బహుద్దీన్, కుమ్మరవాండ్లపల్లి మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ, మాజీ కన్వీనర్ బావా ఫ క్రుద్దీన్, మాజీ సర్పంచ్ శివారెడ్డి, పుల్లా రెడ్డి, అంజన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజా రెడ్డి, ఆత్మారెడ్డి, ఆర్గనైజర్ రంగారెడ్డి, సంతోష్, సతీష్, శరత్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

కందికుంట నారాయణమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దండే గంగశేఖర్

నంబులపూలకుంట, జనవరి 13, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తూర్పు నడిమిపల్లి గ్రామంలో కందికుం ట నారాయణమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్న మెంట్‌ను శుక్రవా రం మండల యువనాయకులు దండే గంగశేఖర్‌ప్రారంభించారు. ఈ సందర్భంగా దండే గంగశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భ ంగా నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను యువత అందరూ కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. అలాగే టోర్నమె ంట్ నిర్వాహకులు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మండల పరిధిలోని 15 జట్లు పోటీ పడుతున్నట్లు తెలిపారు. అలాగే గెలుపొందిన విజేత జట్టులకు మొదటి బహుమతిగా ట్రోఫీతో పాటు రూ. 10వేల రూపాయలు మరియు రెండవ బహుమతిగా ట్రోఫీతో పాటు రూ. 5వేల రూపాయలు ఇవ్వన్నుట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వా హకులు వేణుగోపాల్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు గంగిరెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు అజ్మతుల్లా, బాబ్‌జాన్, యువకులు పాల్గొన్నారు.

7 గురి బైండోవర్

పుట్లూరు, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలో గతంలో కోడిపందేలు, పేకాట ఆడుతున్న వారిని శుక్రవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని మడుగుపల్లి, సంజీవపురం, శనగల గూడూరు గ్రామాలకు చెందిన 7 మందిని పోలీసుస్టేషన్‌కు పిలిపించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయించినట్లు ఎస్ఐ తెలిపారు.

తాడిపత్రిలో బ్యాడ్మింటన్ పోటీలు

బహుమతి అందచేస్తున్న ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, జనవరి 13 ప్రభాతవార్త

పట్టణంలో బ్యాడ్మింటన్ పోటీలను అస్లాంబాష ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు ఫయాజ్‌బాష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు అనేవి జీవితంలో ఎంతో ముఖ్య మన్నారు. క్రీడలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. మున్ముందు ఇలాంటి క్రీడాపోటీలను నిర్వహించాలని షటిల్ బ్యాడ్మింటన్ జాతీయ క్రీడాకారుడు విజయ్‌కు ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఫయాజ్‌బాష అందచేశారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

యల్లనూరులో వాహనాల తనిఖీ

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

యల్లనూరు, జనవరి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డులో ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో కలిసి శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా లైసెన్స్‌లు, ఆర్‌సి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపు తున్న వారికి అపరాధ రుసుము విధిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాటా ్లడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మె ట్ ధరించాలన్నారు. మద్యం సేవిం చి వాహనం నడపరాదన్నారు. వాహనాలు నడిపే సమయంలో ఆర్‌సి, లైసెన్స్ తప్పకుండా వుండాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలి - తహశీల్దార్

తహశీల్దార్ రమాదేవి

యల్లనూరు, జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలని తహశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మండల ప్రజలకు, పాత్రి కేయులు, వివిధశాఖల అధికారులు, సిబ్బంది, సచివాల యం సిబ్బంది, వాలంటీర్లకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ రైతుల పండుగని, ప్రతి ఇంటా ఆనందాల సిరులు వెల్లివిరియాలని తహశీల్దార్ ఆకాంక్షించారు.

అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే చర్యలు - ఎస్ఐ

ఎస్ఐ రామకృష్ణ

యల్లనూరు, జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మం డలంలో ఎవరైనా కోడిపందేలు, పేకాట ఆడడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ సంక్రాంతి పండుగను తమ కుటుం బసభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకో వాలన్నారు. ఎవరై నా చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడితే వారిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

నేడు ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీలకు సిద్ధం చేసిన ప్రాథమిక పాఠశాల ఆవరణ

యాడికి, జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినాన్ని పురస ్కరిం చుకుని శనివారం ఉదయం 9 గంటలకు రాయలచెరువు గ్రామం లోని నెంబర్-1 ప్రాథమిక పాఠశాల ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తలారి నాగేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ చిహ్నాలైన గొబ్బెమ్మలు, గాలిపటాలు, చెరుకుగడలు, దూడూ బసవన్నలు, గంగిరెద్దులు, భోగిమంటలు వంటి రంగవల్లులు చూపరులను ఆకట్టుకునే విధంగా వుండాలన్నారు. న్యాయ నిర్ణేతల ద్వారా విజేతలను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల మహిళలు, యువతులు, బాలికలు పాల్గొ నాలని ఆయన కోరారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబసభ్యులు

యాడికి, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలోని పుప్పాల గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి కుమారుడు అశోక్‌కు మార్ (25) శుక్రవారం ఉదయం ప్రమాద వశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెంది నట్లు గ్రామస్తులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు అశోక్‌కుమార్ తన పొలం పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెంది నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమో దు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమా ర్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన

మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జనవరి 13 ప్రభాతవార్త

పట్టణంలో తోపుడుబండ్ల వ్యాపారస్తులను ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్య ంలో శుక్రవారం నిరసన ర్యాలీ చేప ట్టారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని మున్సి పల్ కమీషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రం అందచేశారు. ఇందుకు మున్సిపల్ కమీషనర్ స్పందిస్తూ ఉన్నతాధికారులతో మాట్లాడి ఎవరికి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలపడంతో వారు మున్సిపల్ కమీషనర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ జెఎసి రాయలసీమ అధ్యక్షులు మంద కృష్ణయ్య మాది గ, గౌరవాధ్యక్షులు కంబయ్య మాదిగ, యువసేన అధ్ య క్షులు బాల రాజు, ఎంఆర్‌పిఎస్ రాయలసీమ అధ్యక్షులు పెద్దన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపి రాజకీయాల్లో జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ జీరో

మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

తాడిపత్రిఅర్బన్, జనవరి 13 ప్రభాతవార్త

ఏపి రాజకీయాల్లో జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ జీరో అని వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ కంటే కెపాల్ బెటరన్నారు. ప్రతి రోజు ముఖ్య మంత్రి జగన్‌మో హన్‌రెడ్డి పేరు తలుచుకోనిది నిద్రపట్టదన్నారు. మంత్రులపై రాళ్లు వేయండి ఇళ్లను ధ్వంసం చేయండి అని అతనిని అభిమానించే జనసైనికుల చేత దాడులు చేస్తున్నాడని అతనికి కనీస రాజకీయ లక్షణాలు కూడా లేవని ఇలాంటి వారికి పొరపాటున రాజ్యాధికారం ఇస్తే కోతికి కొబ్బరిచిప్ప ఇచ్చిన గతేనని ఇప్పటికైనా ప్రజలు తెలుసుకుని అతని హావబా వాలను గ్రహించాలని ప్రజలను కోరారు. మీ మేనిఫెస్టో తెలిపి ప్రజల ముందుకు రావాలని ఇలాంటి అల్లర్లు ప్రేరేపించే మాటలు మానుకోవాలని నీవల్ల యువత తప్పుదారి పడుతుందని చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని పైలా పేర్కొన్నారు.

తాడిపత్రిలో చైన్ స్నాచింగ్

బాధితురాలు అంకాలమ్మ

తాడిపత్రిఅర్బన్, జనవరి 13 ప్రభాతవార్త

పట్టణంలోని సంజీవనగర్, పడమటిగేరి యాసిన్ దర్గా సమీపంలో శుక్రవారం రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డారు. ఇందులో భాగంగా అంకాలమ్మ అనే మహిళ మెడలో వున్న బంగారు గొలుసును దొంగ లాగడంతో ఆమె చైనును గట్టిగా పట్టుకోవడంతో నాలుగు తులాల బంగారు చైను గొంతుకు గట్టిగా బిగుసుకపోగా కొంత భాగం కిందపడిందని బాధితురాలు తెలిపారు.

రుణాలు తీర్చేందుకు ఓటీఎస్‌కు అవకాశమివ్వండి
- కర్ణాటక గ్రామీణ బ్యాంకు వద్ద నిరవధిక పోరాటం చేస్తున్న రైతుల వినతి

కర్ణాటక గ్రామీణ బ్యాంకు వద్ద నిరవధిక ధర్నాలో పాల్గొన్న రైతులు

బళ్లారి, జనవరి13, ప్రభాతవార్త ; తాము తీసుకున్న రుణాల్లో 30 శాతం బకాయిలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు, తీసుకున్న రుణాలకు ఒకేసారి రుణాల చెల్లింపు(ఓటీఎస్)కు అవకాశమివ్వాలని జిల్లాలోని వందలాదిమంది రైతులు రైతుసంఘం నేతృత్వంలో నగరంలోని కర్ణాటక గ్రామీణబ్యాంకు వద్ద నిరవధిక ధర్నా ప్రదర్శన శుక్రవారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎదుట పోరాటం ప్రారంభించిన రైతులకు రుణాలు తీర్చే విషయమై మాట్లాడేందుకు బ్యాంకు అధికారులు అవకాశమివ్వకపోవడాన్ని రైతుసంఘం నాయకుడు ఆర్.మాధవరెడ్డి తదితరులు ఖండించారు. అతివృష్టి, వరదల కారణంగా పంటలు నష్టం జరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని, కావునా సంపూర్ణ పంట రుణాలు మాఫీ చేయాలని, లేదా అసలు రుణంలో 30శాతం తాము చెల్లించేందుకు అవకాశమివ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకు అధికారులు స్పందించకపోతే తమ పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

సంప్రదాయ సంస్కృతికి మహిళలు ప్రాధాన్యం ఇవ్వాలి
- రంగవల్లుల పోటీ కార్యక్రమంలో రుక్మిణిదివాకర్‌బాబు

ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న రుక్మిణిదివాకర్‌బాబు, కార్పొరేటర్ ఎం.ప్రభంజన్‌కుమార్ - రంగురంగుల ముగ్గులు వేస్తున్న మహిళలు

బళ్లారి, జనవరి13, ప్రభాతవార్త ; భారతదేశం హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడి ప్రోత్సహించే నేపథ్యంలో నగరంలో ఎంజీఎం ట్రస్టు, దివాకర్‌బాబు అభిమానుల సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా నగరంలో 13 ప్రాంతాల్లో మహిళల కోసం రంగవల్లుల పోటీని శుక్రవారంనాడు ఏర్పాటు చేశారు. ఎంజీఎం ట్రస్టు కార్యదర్శి రుక్మిణిదివాకర్‌బాబు పాల్గొని గత ఐదు సంవత్సరాలుగా ఎంజీఎం పాఠశాల విద్యార్థినులకు జనవరి13న ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేసి ప్రోత్సాహం అందిస్తూ వచ్చిందని, గత సంవత్సరకాలంగా నగరంలో వివిధ చోట్ల కూడా తమ ట్రస్టు నుంచి ముగ్గుల పోటీలు చేపట్టినట్లు తెలిపారు. మకర సంక్రాంతిరోజున ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు వేయడం, విశేష అలంకరణగా ఉంటుందని, యాంత్రికజీవనం నడుమ మన సంస్కృతి, సంప్రదాయం మనం మరిచిపోతున్నామని, వీటిని మన ముందు తరాలవారు మరిచిపోకుండా ఉండేలా సంస్కృతి, సంప్రదాయాలను పాటించేలా ముగ్గుల పోటీలను ప్రోత్సహించే కార్యాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఎంజీఎం పాఠశాల మైదానంలోనూ, 3వ వార్డు బాలాంజనేయస్వామి దేవస్థాం వద్ద, కప్పగల్ రోడ్డు, కిత్తూరు రాణిచెన్నమ్మ స్కూలు, వీఎస్ఐ విద్యాశాల, రాఘవేంద్రకాలనీ రూట్ ్స పబ్లిక్‌స్కూల్, కోటమల్లేశ్వరస్వామి దేవస్థాం, మిల్లర్‌పేట సొసైటీ రైస్‌మిల్, కాకర్లతోట, శ్రీరామ్‌పురం కాలనీ, బాలబోదిని స్కూల్, నెహ్రూ కాలనీపార్కులో ఈ ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సుమారు వెయ్యి మందికి పైగా యువతులు, మహిళలు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. జడ్జిల ద్వారా 13 చోట్ల విజేతల్ని ఎన్నుకోవడం జరిగిందని, వారందరికీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల్ని పంపిణీ చేసినట్లు చెప్పారు. విజేతలకు మేయర్ రాజేశ్వరిసుబ్బరాయుడు, మాజీ ఎమ్మెల్యే నారా సూర్యనారాయణరెడ్డి, కార్పొరేటర్ ఎం.నందీష్‌లు బహుమతులను ప్రదానం చేశారు. కార్పొరేటర్ ప్రభంజన్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మంజుల, ఎం.రాఘవేంద్ర, ఎం.తులసీరామ్, నారా వినయ్‌కుమార్, వేణుగోపాల్, దివాకర్‌బాబు అభిమానుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

20 నుంచి సి.ఎ.ల సంఘంచే ఎంఎస్ఎంఈ సదస్సు

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న చార్టర్డ్ అకౌంటెంట్ల సంఘం సౌత్‌ఇండియా రీజనల్ ఉపాధ్యక్షుడు సిరిగేరి పన్నారాజ్

బళ్లారి, జనవరి13, ప్రభాతవార్త ; రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి సంబంధించి సదస్సును విజయనగర జిల్లా హోస్పేటలో ఈనెల 20, 21వ తేదీల్లో జరుపుతున్నట్లు భారతీయ చార్టెడ్ అకౌంటెంట్ల సంఘం దక్షిణభారత ప్రాంతీయ విభాగం ఉపాధ్యక్షుడు సిరిగేరి పన్నారాజ్ తెలిపారు. శుక్రవారంనాడు పత్రికాభవన్‌లో మాట్లాడిన ఆయన తొలిసారిగా తమ సీఏల సంఘంచే ఈ సదస్సును నిర్వహి స్తున్నట్లు చిన్న, అతిచిన్న, మధ్యతరహా వ్యాపారుల్ని పారిశ్రామి కవేత్తల్ని ఒకే వేదికపై చేర్చి ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కించేం దుకు వివిధ రుణ సహాయ యోజనల లబ్ధి పొందేందుకు సదస్సులో వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం భారతదేశంలో కోటీశ్వరుల సంఖ్య పెరిగిపోతు న్నదని, అయితే పెరుగుతున్న పేదరికాన్ని నిర్మూలించడం జరగడంలేదని, ఆర్థికాభివృద్ధి సమానంగా జరగడంలేదని తెలిపిన ఆయన, దేశంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు హెచ్చురీతిలో పరిణామకరంగా కార్యం నిర్వహించాల్సి ఉన్నదన్నారు. దేశంలోనే 40 శాతం జీడీపీని పరిశ్రమల రంగం నుంచి లభిస్తున్నదని, కోవిడ్, జీఎస్టీ, నోట్ల రద్దు తదితర కారణాల వల్ల 4 లక్షల చిన్న పరిశ్రమల యూనిట్‌లు మూతబడ్డాయని చెప్పారు. అందుకే ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధికై ఈ సెమినార్‌ను చేపట్టినట్లు చెప్పారు. 19 వ్యాపారరంగం యూనిట్‌ల సాధన వివరాలు పొందిన వారికి బిజినెస్ ఎక్ ్సలెన్ ్స ప్రశస్తిలు అందజేసి గౌరవించడం జరుగుతుందన్నారు. వ్యవసాయరంగం ఉత్పాదన, మార్కెటింగ్ వ్యవస్థ తదితర అంశాల గురించి 20 మందికి పైగా నిపుణులు ఈ సదస్సులో ప్రసంగిస్తారని తెలిపిన ఆయన, ఎంబీఏ విద్యార్థులు, వ్యాపారులు ఇందులో పాల్గొనవచ్చునని, నామమాత్రము రుసుము చెల్లి ంచాల్సి ఉంటుందని, సుమారు 300 మంది ప్రతినిధులు పాల్గొనే అవకాశం కల్పించినట్లు, సీఏల సంఘంకు చెందిన హుబ్లీ, బెళగావిశాఖల సహకారంతో బళ్లారిశాఖ ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో బళ్లారి సీఏల సంఘం అధ్యక్షుడు వినోద్‌భాగ్రేచ, కార్యదర్శి గజరాజ్, సభ్యులు వెంకటనారాయణ, కోమల్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

రెండో వార్డులో తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యేచే శంకుస్థాపన

తాగునీటి నిర్మాణ పైపులైన్ పనులకు శకుంస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

బళ్లారి, జనవరి13, ప్రభాతవార్త ; మహానగరపాలికె రెండో వార్డులో నూతనంగా తాగునీటి పైపులైనన్ నిర్మాణ పనులకు నగర ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి శుక్రవారంనాడు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.27 లక్షల వ్యయంతో ఈ పనులను చేపడుతున్నట్లు, ఈ పనులు పూర్తి కాగానే వార్డు ప్రజలకు తాగునీటి సమస్య ఉండదని, ఎన్నో రోజులుగా వార్డు ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు, త్వరితగతిన పనులు పూర్తి చేసి తాగునీటి ఎద్దడి తీర్చాలని ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నగరపాలికె అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్, బీజేపీ నాయకులు, వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యం

ఓబుళదేవరచెరువు, జనవరి 13, ప్రభాతవార్త : రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అని రాష్ట్ర టిడిపి బీసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప తెలిపారు. ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డబురువారిపల్లి పంచాయితీ పరిధిలోని దిగువపల్లిలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు అధికారంలో ఉన్న రాష్ట్రం పురోగమణ దిశగా ముందుకు వెళ్లిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత ప్రధాన కార్యదర్శి జెరిపిటి ప్రసాద్, టిడిపి నాయకులు శంకర, శ్రీనివాసులు, లోకనాథ్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన తహశీల్దార్

అమడగూరు, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలోని వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్ర తినిధులు, మండల ప్రజలకు తహశీల్దార్ రెడ్డిశేఖర్ సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సం వత్సరంలో మండల ప్రజలు, రైతులు, వ్యాపారస్తులకు సంక్రాంతి పం డుగ సిరిసంపదలు, సుఖసంతోషాలు ప్రసాధించాలని ఆయన ఆకాక్షించారు.

శర్వోద్దీన్ బాబా ఉరుసుకు నిర్వహణకు 20వేలు విరాళమిచ్చిన పూల

తలుపుల, జనవరి 13, ప్రభాతవార్తః

ఈ నెల 25వ తేదీ నుంచి కులమతాలకు అతీతంగా జరిగే శర్వోద్దీన్ బాబా ఉరుసు మహోత్స వానికి రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి రూ. 20వేలు విరాళం అందచేశారు. ఈ విరాళాన్ని ఉరుసు కార్య నిర్వాహ కులకు అందచేశారు. తలుపులకే తలమానికంగా జరిగే ఈ ఉరుసు కార్య క్రమంలో తాను పాలు పంచుకోవడం ఎంతో సంతోషదాయకంగా ఉందని పూల శ్రీనివాసులురెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మహేశ్వర్‌రెడ్డి ,సర్పంచ్ మల్లినాయుడు,ఉరుసు కమిటి పెద్ద అందుమియా బాబ్‌జాన్, సలీం.బాషా తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం ఇన్‌ఛార్జ్ డీఈవో - ఆర్జేడీ బదిలీ

నూతన ఇన్‌చార్జ్ డీఈవోగా ఏడి క్రిష్ణయ్య

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

ప్రాంతీయ విద్యాశాఖ అధికారి, అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జ్ డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి మోడల్‌స్కూల్స్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్‌గా బదిలీ చేస్తూ శుక్ర వారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్‌ఛార్జ్ డీఈవోగా అనంతపురం డీఈవో ఆఫీసులో ఏడీగా పనిచేస్తున్న క్రిష్ణయ్యను నియామి ంచారు. గతంలో ఇక్కడ రెగ్యులర్ డీఈవోగా పనిచేస్తున్న కె.శామ్యూల్ 70 రోజుల క్రితం రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కడప ఆర్జేడీగా పనిచేస్తున్న యం.వెంకట క్రిష్ణారెడ్డికి ఇన్‌ఛార్జ్ డీఈ వోగా బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ యన గత ఎడాది నవంబర్ 4న ఇన్‌చార్జ్ డీఈవోగా బాధ్యతలు స్వీకరించా రు. శనివారం లేదా బుధవారం రిలీవ్ కానున్నట్లు సమాచారం.

నిస్వార్థంగా పనిచేసినందుకు సంతోషంగా వుంది : ఇన్‌ఛార్జ్ డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి తాను అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన 70 రోజుల్లోనే గాడిన పడిన జిల్లా విద్యాశాఖను ఒక గాడిలో పెట్టానని ఆర్జేడీ -ఇన్‌ఛార్జ్ డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. అదే విధంగా డీఈవో పాలనలో మోడల్‌స్కూల్, సమగ్రశిక్ష రిక్రూట్ చేశామని, ఇందులో ఎలాంటి పొరపాట్లు, అక్రమాలకు తావు లేకుండా పార దృకంగా నిర్వహించడం పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా టీచర్ల సర్దుబాటు, తాత్కాలిక సర్దుబాటు ప్రక్రియలను కూడా నీతి, నిజాయితీగా, ఎంతో నిబద్ధతతో నిర్వహించామన్నారు. ఎక్కడే కూడా ప్రలోబాలకు, ఒత్తి ళ్లకు తలోగ్గకుండా వృత్తి పట్ల అంకిత భావంతో పని చేశామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే 14500 మంది టీచర్లు ఉన్న ఉమ్మడి అనంత పు రం జిల్లాలో 70 రోజులు బాగా పనిచేశానన్నారు. టీచర్లకు, ఉద్యోగులకు అం దరికి అందుబా టులో ఉండి తన దృష్టికి వచ్చిన ప్రతి అర్జీని పరిష్క రించడం జరిగిందన్నా రు. విద్యాశాఖ కమీష నర్ ఎవైనా సమాచారం అడిగితే పంపించడంతో అనంతపురం జిల్లానే ముందు ఉంటుందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. అదే విధంగా పదో తరగతి ఫలితాలు పెం పుకు వంద రోజుల అనంత సం కల్పం అమలు చేస్తున్నామని, అదే విధంగా మెటీరియల్స్ కూడా అంద జేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. హెచ్ఎం లకు, టీచర్లకు శిక్షణ ఇచ్చా మన్నారు. నిస్వార్థంగా సేవలు అందించినందుకు గౌరవంగా, సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా కడప ఆర్జేడీగా కూడా మూడేన్నర సంవత్సరాలు ఎక్కడే గాని ఎలాంటి చిన్న మచ్చ లేకుండా నీతి నిజాయితీగా విధులు నిర్వర్తి ంచాన్నారు. ప్రస్తుతం మోడల్ స్కూల్స్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యానని, అ క్కడ కూడా ఇదే విధంగా పనిచేస్తానని తెలిపారు. ఉన్నతాధి కారులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబె ట్టుకు ంటానని తెలిపారు. ఇప్పటి వరకు ఆర్జేడీ- డీఈవో హోదాలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్జేడీ-డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి

నూతన ఇన్‌ఛార్జ్ డీఈవో క్రిష్ణయ్య

అభివృద్ధి గురించి ప్రజలను అడగండి

అనంతపురం అర్బన్, జనవరి 13 ప్రభాతవార్త

మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి చేసిన అభివృద్ధి గురించి ప్రజలనే అడగాలని తెలుగు దేశం నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాకే వెంకటేష్, నగర కార్యదర్శి చిరోళ్ల రామాంజినేయులు, ఎస్సీ సెల్ నాయ కులు వన్నూరుస్వామి పేర్కొన్నారు. శుక్రవారం తెలుగు దేశం అనంత పురం అర్బన్ కార్యాల యంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. వైసీపీ చోటా మోటా నాయకులు నగరంలో ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి మాత్ర మే అభివృద్ధి చేశారని పేర్కొంటున్నారని, చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి మున్సిపల్ చైర్మన్‌గా, శాసనసభ్యునిగా నగరంలో అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయ లు ఖర్చు చేశారన్నారు. అనంతపురం నగరం రూపురేఖలు మార్చిన ఘనత ఆయన దేవన్నారు. నగరంలోకి రావాలంటే గతంలో పాత ఊరు నుంచి రావాల్సి వచ్చేదని, ప్రత్యేక చొరవ తీసుకుని కోర్టులో పెండింగ్‌లో ఉన్న సూ ర్య నగర్‌రోడ్డు స్థల యజమానులతో మాట్లాడి సమస్య పరిష్కరించి రోడ్డు వేయించారన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేశారని గుర్తు చేశా రు. 30 సంవత్సరాల వరకు నగర ప్రజలకు నీటి సమస్య రాకుండా 100 కోట్లతో 11 రిజర్వాయర్ నిర్మా ణంతోపాటు వాటర్ ట్యా ంకుల నిర్మాణం చేశార న్నా రు. చెరువు కట్ట రోడ్డుతో పా టు ఎన్టీఆర్ మార్గ్, పిటిసి స్టేడియం ఎన్టీఆర్ మ్యూజి యం, శిల్పారామం, సూపర్ స్పె షాలిటీ ఆసుప్తరి, కల్లూరు సుబ్బా రావు మ్యూజియం 6 వేలటిడ్కో ఇల్లు, నగరంలో ప్రతి పార్కులో ఓపెన్ జిమ్‌లు ఏర్పా టు చేసిన ఘనత ఆయనకే దక్కు తుందన్నారు. మాజీ రాష్ట్రపతి స్వర్గీయ నీలం సంజీవరెడ్డి కూడా అభివృద్ధికి చేసిన కృషి గురించి ప్రత్యేకంగా అభినంది ంచారన్నారు. వైసీపీ చోటా మోటా నాయకులు చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని పేర్కొన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభు త్వం చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమ న్నారు. చర్చకు ఎప్పుడు పిలిచినా మేమే సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

అనంతపురంలో స్మార్ట్ స్ట్రీట్-ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చిన డిస్కవర్ అనిల్‌కుమార్

స్మార్ట్ స్ట్రీట్‌లలో భాగంగా పేయింటింగ్‌లు వసిన దృశ్యాలు

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో

మన వీధి మన బాధ్యత అనే ఒక ఆలోచనతో 4 లక్షల సొంత నిధులతో నగరంలోని 50వ డివిజన్‌లోని అగ్స్ రెడ్డి వీధి సుందరీకరణ చేసిన డిస్కవర్ అనంతపురం, గ్రీన్ ఆర్మీ సభ్యులు, ప్రజలు మన వీధి మన బాధ్యత అంటూ అద్భుతంగా ఒక వీధిని అభివృద్ధి చేశారు.

ఆ ప్రాంతంలో అనిల్ ఒక సామా న్యుడిగా ముందుండి బాధ్యతగా అక్కడి ప్రజలందరినీ కలుపుకుని కాలనీని అభివృద్ధి వైపు నడిపించడం నిజంగా అద్భుతం. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన జైపురు నుంచి తెప్పించిన 10 క్యాస్ట్ ఐరన్ బెంచీలు, 2,800 స్క్వేర్ ఫీట్ పెయింటింగ్‌కు రూ.2.75 లక్షలు ఖర్చు చేసి, ఈ వాల్ పెయింటింగ్ కూడా నగర ప్రజల్లో సోషల్ మెసేజ్‌ను నింపేలా నింపాదిగా ఉంది, మహిళ, నీరు, రక్తదానం, పరిసరాల పరిశుభ్రత, పచ్చని మొక్కలు పెంపకం ఇలా ఒక్కటేంటి రూపుదిద్దుకున్న ప్రతి చిత్ర అలంకరణచూపాలను ఇట్టే ఆకర్షిచేలా ఉంది. ఏపిలోనే స్మార్ట్ వీధిగా ఈ వీధి నిలుస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే అక్కడంతా 300 ఎంబిపిఎస్ హై స్పీడ్ వైఫై ప్రీ. సామాన్యుడైన డిస్కవర్ అనంతపురం గ్రీన్ ఆర్మీ అనిల్, మన వీధి మన బాధ్యత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు, ప్రజలతోపాటు రక్త దానంకి అనంతపురంలో నాంది పలికిన తరిమెల అమర్ నాథ్‌రెడ్డి, విద్యావేత్త, కవి డా.రమేష్‌నారాయణ, గ్రీన్ ఆర్మీ సభ్యులు పాల్గొ న్నారు. అదనపు కమిషనర్ రమణారెడ్డి, టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్ దుర్గాంజలితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం, డిప్యూ టీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. నగర అభివృద్ధి కేవలం నగర పాలక సంస్థ మాత్రమే కాకుండా ప్రజలు కూడా స్వచ్ఛందంగా అభజవృద్ధిలో ఇలాగే భాగస్వామ్యం కావాలని, అప్పుడే మరింత నగరం సుందరంగా అభజవృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

సాయి ట్రస్టు ఆధ్వర్యంలో గోదారంగనాథ కళ్యాణం

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో

సాయిట్రస్టు ఆధ్వర్యంలో అరవింద నగర్‌లోని శ్రీకృష్ణ అరవింద దేవాల యంలో ధనుర్మాసంను పురస్కరించుకుని శుక్రవారం గోదారంగనాథ స్వామి కళ్యాణఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనం తపురం మాజీ మేయర్ మదమంచి స్వరూప, డా.జగన్‌మోహన్‌రెడ్డి దంప తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వైష్ణవ సంప్రదాయంను అను సరించి బాలాజీ శర్మ, మనూర్ నాగరాజు వారి ప్రత్యేక పర్యవేక్షణలో గోదారంగ నాథస్వామి కళ్యాణం జరిగింది. దాదాపు 3 గంటలపాటు ఎదు రుకొల్లు ఉత్సవం, కళ్యాణం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీదే వి, పద్మావతి స్వామి వారి మీద కీర్తనలు ఆలపించారు. అనంతరం పాల్గొ న్న భక్తులందరికీ నారాయణసేవ(భోజన) కార్యక్రమం సాయిట్రస్టు అధ్యక్షులు విజయ సాయికుమార్, వారి మాతృ మూర్తి రుక్మిణి సహకారంతో నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో సాయి సంస్థ అధ్యక్షులు విజయ సాయికుమార్, ఆలయ ధర్మకర్త వీరా రాణి, వేను భరద్వాజ్, సాయి ట్రస్టు సిబ్బంది, సంస్కృత భారతి, శ్వేతా రాఘవేంద్ర అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గోదారంగనాథ కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యాలు

సైబర్ అలర్ట్.. అనంతపురం జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, జనవరి 13 ప్రభాతవార్త

మీకు వివిధ ప్రభుత్వ పథకాల పేరుతో మేము సంబంధిత శాఖలు హెడ్ ఆఫీసు నుంచి మాట్లాడుతున్నాం అంటూ ఎవరైనా ఫక్షన్ చేస్తే మీర్‌ మీ వివరాలను వెల్లడిస్తున్నారా అయితే జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు మొదటగా మేము వివిధ శాఖల ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడుతున్నాం అంటూ ఫోన్ చేస్తు న్నారు. మీకు ప్రభుత్వం వారు ఇచ్చే (అమ్మఒడి, ఫీజు రీయెంబర్స్‌మెంట్; వసతి దీవెన) ఇలా వివిధ పథకాల పేర్లతో ఏదో ఒక పేరు చెప్పి మీకు ఈ పథకం ద్వారా డబ్బులు మంజూరు అయ్యాయి. కావున ఈ పథకానికి సంబ ంధించి డబ్బులు వేయటానికి మీరు మీ ఖాతా వివరాలుచెప్పండి అని అంటూ ఆ తర్వాత మీకు ఇం దుకు సంబంధజంచిన ఓటిపి వచ్చింది అని ఆ ఓటిపి నెంబర్‌ను చెప్పమని అడుగుతారు. వారు అడిగిన ఓటిపి, ఖాతా వివ రాలు చెప్పగానే మీకు ఖాతా నుంచి డబ్బులు మాయం అవుతాయి. ఈ విధమైన నేర ప్రవృత్తితో నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్ప డుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఇలాంటి నేం గాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

మైనార్టీ ఆంగ్ల మాధ్యమ రెసిడెన్షియల్ పాఠశాలలో వసతులు కరువు

- ఎమ్మెల్యేకు యుజెసి నాయకుల వినతిపత్రం

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో

శింగనమల నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మైనార్టీ ఆంగ్ల మాధ్యమ రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు కమిటీ నాయకులు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ నేతృత్వంలో శుక్రవారం యుజే ఏసి నాయకులు న్యాయవాది అబ్దుల్ రసూల్, దాదాగాంధీ, బంగారు బాషా, వలి, ఖాజా హుస్సేన్, మదస్సర్ మౌలానా, గౌస్ పీర్ మౌలానాలు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి ఆయన నివాసంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. రెసిడెన్షియల్ పాఠశాల లో వసతులు లేక విద్యార్థుల పరిస్థితి దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి గదిలో 70 నుంచి 80 మంది విద్యార్థులను ఉంచారని ఒకరి ఊపిరి ఒకరు పీలు చ్కుంటూ తీవ్ర అస్వస్థత, చర్మ వ్యాధుల భారిన పడుతు న్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన మైనార్టీ ఆంగ్ల మాధ్యమ రెసిడెన్షియల్ పాఠశాలలను తక్ష ణమే ఏర్పాటు చేసి విద్యా ర్థులను తక్షణమే తరలించాలని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయ కులు కోరారు. దీంతో ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి సానుకూలంగా స్పందించారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

జర్నలిస్టులకు అండగా ఉంటాం

- జిల్లాప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి
- భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు
- అనంతపునరం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం రేంజ్ పరిధిలో జర్నలిస్టులకు పోలీస్‌శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుం దని అనంతపురం రేంజ్ డిఐజి ఎం.వి.ఎం. రవిప్రకాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మ చ్చా రామలింగారెడ్డి ఆధ్వర్యంలో రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్‌ని కిలిసి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా డిఐజి ఎం.రవి ప్రకాష్ మాట్లా డుతూ.. పోలీసులు జర్నలిస్టులు అందరూ కలిసి రేంజ్ పరిధిలో శాంతి పరిరక్షణలో కలిసి నడుద్దామని జర్నలిస్టులతో ఎం ప. రవిప్రకాస్ డిఐజి అన్నారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభా కాంక్షలు తెలియజేశారు. అనంతరం డిఐజి ఎం.రవిప్రకాష్‌కు మచ్చా రామలి ంగారెడ్డి సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ చలపతి, త్యాగరాజు, ఉపేంద్ర, ఇతర ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్తు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుయూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

అనంతపునరం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్‌ను సన్మాని స్తున్న మచ్చా రామలింగారెడ్డి

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎంపి

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం తాడిపత్రి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని సజ్జల దిన్నె గ్రామానికి చెందిన ఎంసి రంగారెడ్డికి రూ.8 లక్షలు రూపా లు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అనంత పురంలోని వారి క్యాంపు కార్యాల యంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారి రంగయ్య లబ్దిదారునికి అందజేశారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎంపి తలారి రంయగ్య

మన ఊరు.. మన సంక్రాంతి

- ఉమ్మడి మధన్ కృషి అభినందనీయం - నారాయణపురంలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

అనంతపురం సిటీ, జనవరి 13 ప్రభాతవార్త

మన ఊరు మన సంక్రాంతి పేరిట సంస్కృతి, సంప్రదాయల పరిరక్షనకు వైసీపీ నేత ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు మహిళా నేతలు కొనియాడారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ఎ.నారాయణపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి మన ఊరు మన సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కుటుంబీకులు అనంత మాలతి, అనంత సువర్ణ, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, ఉమ్మడి ప్రతిమలు పాల్గొని ముగ్గుల పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలను ప్రోత్స హించేలా ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి ప్రతి యేటా ముగ్గుల పోటీలను నిర్వహించడంతోపాటు పెద్ద ఎత్తున నగదు బహుమతులను పంపిణీ చేస్తుం డటం అభినంద నీయ మన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళ లకు శనివారం బహుమ తులను ప్రధా నం చేయ నున్నారు. కార్యక్ర మంలో వైసీపీ మహిళా నేతలు కొగ టం శ్రీదేవి, అంజలి దేవితో పాటు పెద్ద ఎత్తున మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలు గా నిర్మల వ్యవహరించారు. మహిళలు వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.

ముగ్గులను పరిశీలిస్తున్న ప్రముఖ మహిళా నేతలు

విద్య-ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు నిలుపుదల చేయాలి

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు సంబంధించి బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియప్ర భుత్వం కోర్టు పరిధిలో పెండింగ్ లో ఉంది. ఈ లోపు ఉపాధ్యా యుల తాత్కాలిక సర్దుబాటు చే స్తామని, గతంలో ప్రమోషన్‌కోసం విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు హై స్కూల్‌లో సర్దుబాటు చేసి వారికి రూ.2500 చెల్లిస్తామని విద్యా కమష నర్ ఉత్తర్వులు జారీ ఉత్తర్వులు ఇచ్చారు. జనవరి 20 తదుపరి ఇలా అపాయింట్ మెంట్ అయిన ఉపాధ్యాయులందరికీ కొత్త ప్లేస్‌లోనే జీతాలు ఇస్తామని గౌరవ విద్య ప్రఖ్యాత కార్యదర్శి కలెక్టర్ల సమావేశం వీడియో కాన్ఫరెన్స్ చెప్పి నట్లుగా పేస్ట్ మెసజ్ ఒకటి భిన్నం ఉన్నాయి. దీని వల్ల ఉపాధ్యాయులు తండ్రి గందరగోళంలో ఉన్నారు. కావున తాత్కాలిక సర్దు బాటు ప్రక్రియను నిలు పుదల చేయని సంక్రాంతి సెలవుల అనంతరం ఉపా ధ్యాయ సంఘాలతో చర్చించి ఒక సృద్ధుత వచ్చిన తర్వాత మాత్రమే పూర్తి స్థాయి ప్రమోషన్ ప్రజల ప్రక్రియలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, కోచైర్మన్, సెక్రెటరీ జనరల్, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

శింగనమల ఎస్ఐగా శ్రీనివాసులు

శింగనమల, జనవరి 13 ప్రభాతవార్త

శింగనమల మండల పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా శుక్రవారం డి.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈ యన ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వ హిస్తూ బదిలీపై శింగనమల ఎస్ఐగా బాధ్యతలు నిర్వ హించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ దిలీప్ కు మార్ జిల్లా కేంద్రంలోని స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు.

ఎస్ఐ డి.శ్రీనివాసులు

టీచర్ల సర్దుబాటు ప్రశాంతం

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్జిటిలుగా పనిచేస్తున్న టీచర్లకు స్కూల్ అసిస్టెంట్లుగా తాత్కాలిక సర్దుబాటు ప్రక్రియను శుక్రవారం నగరంలోని జిల్లా సైన్స్ సెంటర్‌లో నిర్వహించా రు. ఆర్జెడి/డీఈఓ యం.వెం కటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 704 మంది ఎస్జీటీలకు హై స్కూల్‌లో ఖాళీగా ఉన్న ఆయా సబ్జెక్టులలోకి తాత్కాలికంగా సర్దుబాటు చేసినట్లు ఆర్జెడి తెలిపారు. ఈ ప్రక్రియ జరిగిందని, సర్దుబాటుఅయిన టీచర్లు అందరూ ఈ నెల 18వ తేది వీధుల్లో జాయిన్ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఓలు పద్మప్రియ, శంకర ప్రసాద్, రంగస్వామి, మీనాక్షి, ఏడి కిష్ణ య్య, పర్యవేక్ష కులు ఆదినారాయణ, శ్రీనాథ్, సరల, హెచ్ఎం జయచంద్ర, డిఈఓ ఆఫీస్ ఏపిఓ నాగరాజు, సమగ్ర శిక్ష ఏఎస్ఓ గురు మునికృష్ణ, ఏపిఓ నారాయణ స్వామి, డిఇఓ ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల సర్దుబాటును చేస్తున్న దృశ్యం

ద్విచక్రవాహనం డీ.. వ్యక్తి మృతి

పామిడి, జవనరి 13 ప్రభాతవార్త

ద్విచక్రవాహనం డీకొని ఓ వ్యక్తి (60) మృతి చెందిన సంఘటన శుక్రవారం వేకువజామున మండల పరిదిలోని పొగురూరు జాతీయరహదారిపై చోటు చేసుకుంది. సంఘటనకు సంబందించి మృతుని కుమారుడు గొల్ల రమేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలావున్నాయి.. మేము ముగ్గురు అన్నదమ్ములం అని మా అమ్మ ఇప్పటికే మృతి చెందగా మా తండ్రి గొల్ల నాగేష్‌తో కలిసి మేము కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నామని తెలిపారు. వేకువజామున మా తండ్రి గొల్ల నాగేష్ బహిర్భూమికి రోడ్డు పక్కన నడు చుకుంటూ వెళ్తుండగా వెనుకవైపు నుండి వేగంగా దూసుకొచ్చిన ద్విచక్రవాహనం డీ కొందన్నారు. ఈక్ర మంలో పొలానికి వెళ్తున్న నును అక్కడున్న కొంతమంది గ్రామస్థులు వెళ్ళి చూడగా మా తండ్రి గొల్ల నాగేష్‌కు ఎడమ కాలు, భుజం వద్ద రక్తగాయాలై ముక్కు, చెవి నుండి రక్తం కారుతుం డగా వెంటనే అంబులె న్సులో అనం తపురం ప్రభుత్వా సుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించటం జరిగింద న్నారు. సంఘటనా స్థలంలో మా తండ్రి గొల్ల నాగేష్‌ను డీకొట్టిన ద్విచక్రవా హనాన్ని గమనించగా ఎపి02 బిఎం 4860 అని గుర్తించి ఎవరిదని విచారించి అతన్ని గజరాంపల్లి రామలింగారెడ్డి కుమారుడు కార్తీక్‌రెడ్డిగా గుర్తించామని తెలియజేశారు. అతివేగంగా అజాగ్రత్తతో ద్విచక్ర వాహనాన్ని నడుపుకుంటూ వచ్చి మా తండ్రి గొల్ల నాగేష్ మృతికి కారణమైన రామలింగారెడ్డి కుమారుడు కార్తీక్‌రెడ్డిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు. మృతుడు గొల్ల నాగేష్ కుమారుడు గొల్ల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

గొల్ల నాగేష్ మృతి బాధకరం

వేకువజామున ద్విచక్రవాహనం డీకొన్న సంఘటనలో పొగురూరు గ్రామానికి చెందిన గొల్ల నాగేష్ మృతి చెందటం బాధకరం అని వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గొల్ల నాగేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న వైసీపీ నేత లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి గ్రామానికి చేరుకుని గొల్ల నాగేష్ మృత దేహానికి మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

గొల్ల నాగేష్ మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి

జగనన్న కాలనిలో ఇంటి నిర్మాణం పనులు వేగవంతం చేయండి..ఎంపిపి

బుక్కరాయసముద్రం, జనవరి 13 ప్రభాతవార్త

జగనన్న కాలనిలో రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ష్టాత్మకంగ చేపట్టిన జగనన్న కాలనిలో గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని ఎంపిపి సునీత అన్నారు. శుక్రవారం బుక్కరాయ సముద్రం మం డల కేంద్రంలోని హౌసింగ్ లబ్దిదా రు లతో ఎంపిపితో పాటు హౌసింగ్ డిఇ మండల ప్రత్యేక అధికారి శ్రీమన్నారాయణ చర్చించారు. ఈ సందర్భంగ వా రు మాట్లడుతు ఇంత వరకు పూర్తి అయిన గృహాలు ఎన్ని,బేసి మట్టాలు, రూపులె వల్,ఆర్‌సి లెవల్ ఎన్ని అని సంబందిత హౌసింగ్ అదికారులను అడిగి తెలు సుకున్నారు.అనంతరం ఎంతమందికి బిల్లులు చెల్లించారు, బిల్లు లు రానివారు ఎంతమంది ఉన్నారు అనేవిషయాలను చర్చించారు. బిల్లులు రానివారికి వ